గణనాధుని సన్నిధిలో రాష్ట్ర జైళ్ల శాఖ డీజీపీ

కాణిపాకం, నవంబర్ 13 ప్రభాతవార్త: రాష్ట్ర జైళ్ల శాఖ డీజీపీ అంజనీకుమార్ గురువారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజ గోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, చిత్తూరు జైళ్ళ శాఖ సూపరెండెంట్ వెంకట్‌రెడ్డి, చిత్తూరు డీఎస్పీ సాయినాథ్, సీఐ శ్రీధర్‌నాయుడు, ఆలయ సూపరెండెంట్ వాసు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో బిజెపి చీఫ్ మాధవ్

తిరుమల,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:

శ్రీవేంకటేశ్వరస్వామిని రాష్ట్ర బిజెపి చీఫ్ మాధవ్ గురువారం ఉదయం దర్శించుకున్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్రనేతలు భానుప్రకాశ్‌రెడ్డి, కోలా ఆనంద్, రమేశ్‌నాయుడుతో కలసి స్వామివారి సేవలో పాల్గొన్నారు.

పులికాట్‌కు జలకళ.. పక్షుల కిలకిల

సూళ్లూరుపేట, నవంబర్ 13 ప్రభాతవార్త సూళ్లూరుపేట నుంచి శ్రీహరికోటకు వెళ్లే మార్గంలోని పులికాట్ సరస్సుకు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జలకళ సంతరించుకుంది. దీంతో వలస పక్షులు సరస్సులో కిలకిలరావాలు చేస్తూ సందడి చేస్తున్నాయి. పులికాట్ సరస్సులో అతి ముఖ్యమైన వలసపక్షిగా పేరొందిన ఫ్లెమింగోలు ఇప్పటికే గుంపులు గుంపులుగా చేరుకుని తమ విన్యాసాలతో సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. అక్టోబర్ నెల నుంచి మార్చి వరకు వలస పక్షులు పులికాట్ సరస్సును విడిది కేంద్రంగా ఎంచుకొని అక్కడ సంచరిస్తుంటాయి. పులికాట్ సరస్సులో ఫ్లెమింగోలతో పాటు పెలికాన్లు, ఎర్రకాళ్ల కొంగలతో పాటు స్వదేశీ పక్షులు తమ విన్యాసాలతో ఆకట్టుకుంటున్నాయి. పులికాట్ సరస్సులో ఫ్లెమింగోలకు గుర్తింపు వచ్చే విధంగా ఫ్లెమింగో ఫెస్టివల్‌ను 2000 సంవత్సరం నుంచి సూళ్లూరుపేట కేంద్రంగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పులికాట్‌కు సంవృద్ధిగా నీరు చేరడంతో సెలవు దినాలు, పండుగ రోజుల్లో సూళ్లూరుపేట, శ్రీహరికోటకు వెళ్లే రోడ్డు మార్గంలోని పులికాట్ సరస్సు వ్యూ పాయింట్ వద్ద పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంది. కాగా, వన్యప్రాణి విభాగం అధికారులు మాత్రం పర్యాటకులకు తగినన్ని సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. అరుదైన పక్షి జాతి అయిన ఫ్లెమింగోల విన్యాసాలు చూసేందుకు వచ్చే పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని పక్షి ప్రేమికులు కోరుతున్నారు.

ఓ వైపు ఢిల్లీ బాంబు ప్రేలుళ్లు మరోవైపు రాష్ట్రపతి పర్యటన

-తిరుపతిలో ప్రత్యేక తనిఖీ చెక్‌పోస్టులు

తిరుపతి,నవంబర్ 13ప్రభాతవార్త: దేశరాజధాని ఢిల్లీనగరంలో బాంబుపేలుళ్ళ ఎఫెక్ట్...మరోవైపు 20,21తేదీల్లో రాష్ట్రపతి ముర్ము తిరుపతి తిరుమలపర్యటనతో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలతో అదనపు ఎస్పీ రవిమనోహరచారి పర్యవేక్షణలో తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, సిఐలు శ్రీనివాసులు ,రామ్‌కిశోర్ ఆధ్వర్యంలో ఎస్ఐలు, సిబ్బంది ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటుచేశారు. ఇతర రాష్ట్రాల నుండి తిరుపతి,తిరుమలకు ప్రవేశించే అన్ని ముఖద్వారాల వద్ద నిఘాను పటిష్టం చేసి నిరంతరం తనిఖీలు చేస్తున్నారు. ఈ తనిఖీల్లో అంతర్‌రాష్ట్ర బస్సులను, వాహనాలను నిశితంగా తనిఖీలు చేస్తున్నారు. వాహనదారులను ఆపి రికార్డులను పరిశీలిస్తున్నారు. రేణిగుంటమార్గంలో మూడవమైలు క్రాస్‌లో అలిపిరి పోలీసులు ప్రత్యేక చెక్‌పోస్టును ఏర్పాటుచేసి 24గంటలూ తనిఖీలుచేస్తున్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉంటూ అనుమానాస్పద వ్యక్తులు, ఏదేని వస్తువులు ఉన్నా పరిశీలిస్తున్నారు. ప్రజలు, వాహనదారులు కూడా తనిఖీలకు సహకరించాలని పోలీసులు కోరుతున్నారు. తిరుమల, తిరుపతిలో మరింతగా నిఘా పెంచారు. 20,21న రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు అత్యంత భద్రత వలయంలో ఏర్పాట్లు సాగనున్నాయి. తిరుపతికి ప్రవేశించే అన్ని ప్రధాన మార్గాల్లో, తిరుమలకు వెళ్ళే అలిపిరి టోల్‌గేట్‌లో,కొండపై జిఎన్‌సి టోల్‌గేట్‌లో పోలీసులు,ఆక్టోపస్ దళాలు పహరాకాస్తూ వాహనాలను తనిఖీ చేస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం పోలీసులు మరింతగా వినియోగించుకుని ప్రజలకు భద్రత కల్పిస్తున్నారు. నగరంలో డ్రోన్ కెమెరాలతో కూడా పోలీసు యంత్రాంగం 24గంటలూ పహరాకాస్తోంది.

పంటల కాపలాకు వెళ్లి..

తీరని లోకాలకు

ఒంటరి ఏనుగు దాడిలో రైతు మృతి.. తక్షణసాయంగా రూ. ఐదు లక్షలు అందజేత !!

మృతి చెందిన కిట్టప్ప, కుటుంబసభ్యులకు చెక్కు ఇస్తున్న ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల,డిఎఫ్ఓ శ్రీనివాసులు

కుప్పం, నవంబర్ 13 ప్రభాతవార్త పొలాల వద్ద పంటల కాపలాకు వెళ్లిన ఓ రైతుపై ఓ ఒంటరి ఏనుగు హఠాత్తుగా దాడిచేయడంతో రైతు మృతు ్యవాత పడిన సంఘటన కుప్పం మండలం ఉర్ల ఓబనపల్లి పంచాయతీ కూర్మానిపురం మల్లకుంట ప్రాంతంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. గ్రామానికి చెందిన రైతు కిట్టప్ప తమ వ్యవసాయ పొలం వద్ద రాగిపంట సాగు చేస్తున్నాడు. పంట కాపలా నిమిత్తం బుధవారం రాత్రి పొలం వద్ద వేసు కున్న చిన్నపాటి గుడిసెలో నిద్రించాడు.అయితే హఠాత్తుగా తమిళనాడు నుంచి అటుగా వచ్చిన ఓ ఒంటరి ఏనుగు ఒక్కసారిగా కిట్టప్పపై దాడి చేయడంతో కిట్టప్ప అక్కడే ప్రాణాలు వదిలేశాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు, గ్రామస్తులు వెంటనే పోలీసులు, అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు మృతదేహాన్ని పంచనామాకు తరలించి కేసు నమోదు చేశారు. కాగా కిట్టప్ప కుటుంబానికి ప్రభుత్వం తరపున తక్షణ సాయంగా ఐదు లక్షల రూపాయల చెక్కును ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, జిల్లా అటవీ అధికారి శ్రీనివాసులు, పలమనేరు సబ్ డిఎఫ్ఓ వేణుగోపాల్, కుప్పం ఎఫ్ఆర్వో జయశంకర్ అందజేశారు. బాధిత కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల పేర్కొన్నారు. మరో ఐదు లక్షల సాయం అందేలా చర్యలు తీసుకుంటామ న్నారు. కాగా ఒంటరి ఏనుగు సరిహద్దు అటవీ ప్రాంతంలో తిష్ట వేసినట్లు గుర్తించామని ఎఫ్ఆర్వో జయశ ంకర్ తెలిపారు. ట్రాకర్లతో ఏనుగు జాడ కనుగొంటున్నామని శుక్రవారం డ్రోన్ సాయంతో అటవీ ప్రాంతాన్ని పరిశీలించి ఏనుగును తమిళనాడు అటవీ ప్రాంతంలో తరిమేలా చర్యలు చేపడతామని చెప్పారు.

ముక్కులదిరే దుర్గంధం-స్మార్ట్‌సిటీ విలాపం

స్మార్ట్‌సిటీ తిరుపతి నగరం నడిబొడ్డున బజారువీధిలో ముక్కులదిరిపోయేలా మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. ఇక్కడే టిటిడి ఆంజనేయస్వామి గుడి, ఓరియంటల్ కళాశాల హాస్టల్, వెస్ట్‌పోలీస్‌స్టేషన్ కూతవేటు దూరంలోనే ఉన్నాయి. మురికికాలువల్లోంచి మురికినీరు ,ప్లాస్టిక్ వ్యర్థాలు రోడ్డుపై కుళ్ళిపోయాయి. అడుగుతీసి అడుగువేయాలన్నా ముక్కులు మూసుకుపోవాల్సిన దుస్థితి. నగరాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దడంలో నగరపాలక సంస్థ అధికారులు కళ్ళుతెరవాల్సిందే.

ఫోటో: కెఆర్ కిశోర్,ఫోటోగ్రాఫర్-తిరుపతి

లారీ దొంగ అరెస్టు : లారీ స్వాధీనం

తొట్టంబేడు,నవంబర్ 13 ప్రభాతవార్త శ్రీకాళహస్తి సబ్‌డివిజన్‌లో చోరీ జరిగిన లారిని నిందితుని పట్టుకున్నట్లు డివైయస్‌పి నరసింహామూర్తి గురువారం మీడియా సమావేశంలో తెలిపారు. టూటౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ ఈ నెల 7 వ తేది రాత్రి బసవయ్యపాళెం గ్రామానికి సమీపంలో కాసాతోట వద్ద పార్కింగ్ చేసిన లారీ నెంబర్ ఎపి 03 టిఇ 9833 గలదిర అదే లారీలో క్లీనర్‌గా పని చేస్తున్న జయచంద్ర అనే వ్యక్తి దొంగ తనంగా తీసుకెళ్ళినట్లు వివరించారు లారీ డ్రైవర్ క్లీనర్‌ను నమ్మి బండి బీగాలు లారీలోనే పెట్టి తను ఇంటికి వెళ్ళినట్లు తమ విచారణ లో తేలిందన్నారు.ఈ సంఘటనపై లారీ యజమాని మధుసూధన్‌నాయుడు ఫిర్యాదు చేసారని డివైయస్‌పి నరసింహామూర్తి తెలిపారు. సిఐ నాగార్జున్‌రెడ్డి తన సిబ్బందితో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు వివరించారు. చెక్‌పోస్టులన్నింటిలో రికార్డులను పరిశీలించామన్నారు. అయితే ఏ చెక్‌పోస్టు కూడా దాటలేదని నిర్ధారించుకున్న వారు పరిసరాల్లోనే ఉన్నట్లు గుర్తించి ముమ్మరంగా సిబ్బంది పరిశీలించారు. నిందితుడు లారీ తస్కరించిన చోటు నుంచి రెండు కిలోమీటర్ల దూరంలోని కన్నలి గిరిజనకాలనీ వద్ద ఉన్నట్లు గుర్తించి జయచంద్రను అరెస్టు చేసి లారీని స్వాధీనం చేసుకున్నట్లు డివైయస్‌పి నరసింహామూర్తి తెలిపారు. టూటౌన్ సిఐ నాగార్జున్‌రెడ్డి వారి సిబ్బంది పని తీరు ప్రశంసించారు.

తెదేపాలో జెండా మోసిన కార్యకర్తలే ఫస్ట్

- ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, నవంబర్ 13 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీలో జెండామోసిన కార్యకర్తలకే తొలి ప్రాధాన్యత ఉ ంటుందని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం కుప్పం తెదేపా కార్యాలయం వద్ద పార్టీ సంస్థాగత కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈసందర్భంగా డా॥ కంచర్ల మాట్లాడారు. పార్టీలో తొలి ప్రాధాన్యత కార్యకర్తలు, ఆపై నాయకులకు ఉంటుందన్నారు. నాయకులు కూడా కార్యకర్తల కష్టాలు తెలుసుకుని వారికిఅండగా నిలవాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పక గుర్తింపు ఉ ంటుందన్నారు. ప్రస్తుతం పార్టీ పదవులు పొందిన వారు బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ సమన్వయంతో పనిచేస్తూ స్థానిక ఎన్నికల్లో విజయ భేరి మోగించాలని పిలుపునిచ్చారు. పదవులు రాని వారు నిరాశ చెందవద్దని పదవులకు పుల్‌స్టాప్‌లు ఉండవని కేవలం కామా మా త్రమే ఉంటుందన్నారు. మరలా అవకాశం తప్పక ఉంటుందనే విషయం మరచిపోరాదన్నారు. వేరే నియోజకవర్గాలతో పోల్చితే కుప్పంలో మూడు రెట్లుఎక్కువగా సిఎం చంద్రబాబునాయుడు పదవులుకేటాయించాం న్నారు. కొందరు తమ స్థాయికి తగిన పదవి కాదని అలగవద్దని పార్టీ ఇచ్చే ఏ పదవి అయినా భారతరత్నతో సమానం అన్నారు. సిఎం చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ కోసం అందరూ కలసికట్టుగా పనిచేద్దామని సూచించారు. ఏదేని సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తేవాలే కానీ టీకొట్లు, రచ్చబండల వద్ద మాట్లాడడం మంచిది కాదన్నారు. సిఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్‌లు ఎపి ఖ్యాతిని పెంచుతున్నారన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు కమిటీలచే ప్రమాణసీ ్వకారం చేయించారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కన్వీనర్ ఆర్.చంద్రశేఖర్, సిఎం పిఎ మనోహర్, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, మున్సిపల్‌ఛైర్మన్ సెల్వరాజ్, కడ సభ్యులు రాజ్‌కుమార్, సుగుణమ్మ, రామచంద్ర, వెంకటేష్,ఏరియా ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, రాజగోపాల్, ఉదయ్‌కుమార్, వెంకటరమణ,సుబ్బు, పార్టీ అనుబంధ విభాగాల కార్యవర్గాలు, కౌన్సిలర్లు, నాలుగు మండలాల

అన్నప్రసాదం నాణ్యతపై ఇక నెలవారీ అభిప్రాయ సేకరణ

-సరుకుల నిల్వపై మెరుగైన సౌకర్యాలు : టిటిడి అదనపు ఈఓ వెంకయ్యచౌదరి

తిరుమల,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల,తిరుపతి స్థానిక ఆలయాల సందర్శనకు వస్తున్న భక్తులకు రుచిగా శుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్న టిటిడి ఇకపై ప్రతినెలా అన్నప్రసాద నాణ్యతపై భక్తుల నుండి అభిప్రాయసేకరణ చేపట్టాలని టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. తెలుగురాష్ట్రాల రైస్ మిల్లర్లు కూడా బియ్యం సరఫరాపై నెలవారీ షెడ్యూల్ టిటిడి అధికారులకు అందజేయాలని, తద్వారా అధికారులు భక్తుల అవసరాల మేరకు ప్రణాళికాబద్ధమైన ఏర్పాట్లు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అన్నప్రసాదాలకు నాణ్యమైన బియ్యం సరఫరాకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని రైస్‌మిల్లర్లతో టిటిడి అదనపు ఈఓ వెంకయ్యచౌదరి సమావేశమయ్యారు. నిర్ధేశిత ప్రమాణాలకు అనుగుణంగా టిటిడికి బియ్యం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరానే లక్ష్యం

-సిఎండి శివశంకర్ లోతేటి

తిరుపతిరూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త: విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్‌ను సరఫరా చేయాలనే లక్ష్యంతో అధికారులు విధులు నిర్వహించాలని ఏపిఎస్పీడిసిఎల్ చైర్మెన్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. తిరుపతిలోని ఏపిఎస్పీడిసిఎల్ కార్పోరేట్ కార్యాలయంలో గురువారం సంస్థ పరిధిలో మొట్టమొదటిసారిగా చీఫ్ ఇంజనీర్ స్థాయి నుంచి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి వరకు హాజరైన అధికారులతో సిఎండి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ వినియోగదారులకు అధికారులు, సిబ్బంది మెరుగైన సత్వర సేవలను అందించాలన్నారు. విద్యుత్ అంతరాయాలపై సర్కిల్ డివిజన్, సబ్ డివిజన్, సెక్షన్ స్థాయిల్లో సంబంధిత అధికారులు నిరంతరంగా సమీక్షిస్తూ, వాటిని పూర్తిస్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏపిఎస్పీడిసిఎల్ సంస్థ పరిధిలో నెల్లూరు సర్కిల్లోని నెల్లూరు రూరల్, ఆత్మకూరు, కావలి డివిజన్లలో గతనెల 33కెవి ఫీడర్ ట్రిప్పింగ్స్, అలాగే పీలేరు, పుంగనూరు, కావలి, గూడూరు, తిరుపతిరూరల్ డివిజన్స్‌లో ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్స్ ఎక్కువగా నమోదయ్యాని, వాటిని తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

భార్య కాపురానికి రాలేదని పెట్రోల్ పోసిన భర్త ..

కోట,నవంబర్ 13 ప్రభాతవార్త

భార్య కాపురానికి రాలేదని ఓ భర్త కిరాతకంగా వ్యహరించిన సంఘటన కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాళెం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులకు అందిని పిర్యాదు మేరకు కోత్తపాళెంకు చెందిన శిరిషను చిల్లకూరు మండలం వల్లిపేడు గ్రామానికి చెందిన ఏడుకొండులు ఏడు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు బిడ్డలు కూడా కలిగారు. అయితే తరుచూగా భర్త ఏడుకొండు ఆమె ను వేధిస్తూ ఉండటంతో ఆమె తన అమ్మగారిని ఊరైన కోత్తపపాలెం కు చేరుకొంది. ఆక్రమంలో భర్త ఏడుకొండులు గురువారం తన భార్య కోరకు వచ్చాడు, ఆమెను కాపురానికి రమ్మని పిలిచాడు. వారి మధ్య గోడవ జరిగింది. ఈ క్రమంలో తన ఇద్దరు బిడ్డలను ఏడుకొండు తనతో పాటు తీసుకేళ్లాడు.ఈ క్రమంలో ఇంటిలో పెట్రోల్ పొసి ఇంటిలో ఉన్న పర్నిచర్‌ను కాల్చిశాడు.గ్రామస్తులు కోట అగ్నిమూపశాఖ అధికారులుకు సమాచారం ఇవ్వడంతో వారి వేళ్లి మంటలను అదుపు చేశారు. ఆమేరకు శిరిష కోట పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసింది.ఎస్.ఐ పవన్ కుమార్ విచారిస్తున్నారు.

సిమెంటు రోడ్లు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకా? కాంట్రాక్టర్ల పార్కింగ్‌కా?

లక్షలు వెచ్చించి చక్కటి సిసిరోడ్లు: పార్కింగ్‌కు నిలయం

శ్రీకాళహస్తీశ్వరాలయం లక్షలకు లక్షలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. అయితే తరువాత పర్యవేక్షణ లేక లక్ష్యం నెరవేరటం లేదు. శివయ్య సొమ్ములు వెచ్చించి నిర్మించిన చక్కటి సిమెంటు రోడ్లు నేడు జూదరులకు నిలయంగామారింది. గంజాయ్ బ్యాచ్ ఆగడాలకు అడ్డాగా తయారైంది. మూత్ర శాలలుగా మారింది.మరి ఇక్కడ పర్యవేక్షణ ఎవరు చేయాలి? నిధులు వెచ్చించిన దేవస్థానమా? శాంతి భద్రతలు పరిరక్షించే పోలీసులా? లేక మున్సిపాలిటినా? అనేది తేలకుంది.

సిమెంట్ రోడ్డుపై పార్కింగ్ దృశ్యం

శ్రీకాళహస్తి, నవంబర్ 13 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆలయ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దాలన్నది స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి యోచన. ఈ మేరకు శివరాత్రి ముందు ఆలయ పరిసరాలను తీర్చి దిద్దే క్రమంలో శిధిలావస్థలో ఉన్న రాజగోపురం చుట్టూ సుమారు రూ.50లక్షలు వెచ్చించి చక్కటి సిమెంటు రోడ్లు నిర్మిచారు. రాజగోపురానికి దక్షిణాన సిమెంట్ రోడ్డు నిర్మించారు.అలాగే ఉత్తరం వైపు మరోరోడ్డును నిర్మించారు.అయితే ఈ రోడ్లు చీకటి పనులకు నిలయంగా మారింది. ఉత్తరం వైపు సన్నిధివీధికి కనెక్టివిటి ఇచ్చిన సిమెంటు రోడ్డు ప్రవేటే లాడ్జిల కార్ల పార్కింగ్‌తో పాటు ఆటోల పార్కింగ్‌కు వేదికగా మారింది. అంతేకాక పొద్దుగుంకితి ఇక్కడ గంజాయ్ బ్యాచ్ అడ్డగా మారింది, ఆకతాయిల ఆటలకు నిలయంగా మారింది. ఇక ఇదో మూత్రశాలగా మారింది. మరి దీనిని ఎవరు అరికట్టాలి? రాజగోపురం చుట్టూ లాన్ ఏర్పాటు చేసారు. వాకింగ్ ట్రాక్‌గా రూపొందించారు. ఇక్కడ వాకింగ్ చేసే వారికి మూత్ర శాల గా మారి దుర్గంధం వెదజల్లుతుంటే ముక్కులు మూసుకొని వాకింగ్ చేసుకుంటున్నారు. ఇక దక్షిణం వైపు పూర్వం ఉన్న రాజగోపురాన్ని 21 అడుగులు ఉత్తరం వైపు కు జరిపి నిర్మించారు.ఈ స్థలంలో విశాలంగా నిర్మిస్తే రాకపోకలకు అంతరాయం కల్గ కుండా ఉంటుందని భావించారు.కానీ వెడల్పుచేసిన రోడ్డు పార్కింగ్‌కు నిలయంగా మారింది. ఇక ఈ మార్గంలో ఆర్‌టిసి బస్సులు తిరుపతి వైపు వెళ్ళటానికి వెళుతున్నాయి. కానీ జలవినాయక ఆలయం వద్ద మలుపుకు వీలు లేక తిప్పలు పడుతున్నారు.

దేవస్థానం సెక్యూరిటి ఎం చేస్తున్నారు? పోలీసుల మాటేమిటి?

శ్రీకాళహస్తీశ్వరాలయం లక్షలకు లక్షలు వెచ్చించి అభివృద్ధి పేరున చర్యలు చేపడుతూ పర్యవేక్షణను మరుస్తున్నారు. దాంతో ఈ ఏర్పాట్లు చీకటి పనులకు నిలయంగా మారుతుంది. సిమెంటు రోడ్డు నిర్మించి చీకటి పనులు, ఆకతాయిలకు అడ్డాగా మార్చారనే విమర్శలు మూటగట్టుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వందల మంది సెక్యూరిటి ఉన్నారు? వారిని పర్యవేక్షణకు నియమించవచ్చు కదా? అంతేకాక రాత్రి వేళల్లో గస్తీ తిరిగే పోలీసులకు ఇవి కనబడడం లేదా? అనేది చర్చనీయాంశంగా మారింది.ఇక్కడ దేవస్థానం లేదా మున్సిపాలిటి విద్యుత్ దీపాలు ఏర్పాటుచేస్తే సమస్య ఉండదు గదా? అనే చర్చ జరుగుతుంది. శివయ్యసొమ్ము ఉంది కాదాఅని వెచ్చించి గాలికి వదిలే సంప్రదాయాలకు స్వస్తిచెప్పాలని పరిశీలకులు చెబుతున్నారు.

జైళ్ళ శాఖ డిజిపిని కలిసిన ఎస్పీ తుషార్ డూడి

చిత్తూరు, నవంబర్ 13 ప్రభాతవార్త: ఎపి రాష్ట్ర జైళ్ళ శాఖ డిజిపి అంజనీకుమార్‌ను గురువారం ఎస్పీ తుషార్ డూడి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. రాష్ట్ర జైళ్ళ శాఖ డిజిపి అంజనీకుమార్ గురువారం చిత్తూరుకు రావడంతో ఆయనను పోలీసు గెస్ట్‌హౌస్‌లో ఎస్పీ తుషార్ డూడి కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ఆపరేషన్స్ ఎఎస్పీ, ఇన్‌చార్జీ అడ్మిన్ ఎఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు జైళ్ళ శాఖ డిఐజిని కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

అనధికార నిర్మాణాలు కూల్చివేస్తాం

– అసిస్టెంట్ సిటీ ప్లానర్ టి.నాగేంద్ర హెచ్చరిక

చిత్తూరు, నవంబర్ 13 ప్రభాతవార్త: చిత్తూరు నగరపాలక పరిధిలో అనధికారికంగా నిర్మించే నిర్మాణాలు, మున్సిపల్ కార్పొరేషన్ నుండి పొందిన అనుమతులకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలను, అంతస్తులను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తామని అసిస్టెంట్ సిటీ ప్లానర్ టి.నాగేంద్ర హెచ్చరించారు. నగర పరిధిలో ఇప్పటికే మురకంబట్టు, సంతపేట, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో గుర్తించిన పలు అనధికార భవనాలను మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ ఆదేశాల మేరకు తొలగించినట్లు అసిస్టెంట్ సిటీ ప్లానర్ టి.నాగేంద్ర తెలిపారు. చిత్తూరు నగర పరిధిలో నిబంధనలకు విరుద్దంగా, అనధికారికంగా, అప్రూవల్ పొందినప్లాన్‌కుభిన్నంగానిర్మించే అదనపు ఫ్లోర్లు, షెడ్లు, ఇతర తొలగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

కుప్పంలో తెదేపా శ్రేణుల భారీ ర్యాలీ

కుప్పం, నవంబర్ 13 ప్రభాతవార్త నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పట్టణంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నూతన కమిటీల ప్రమాణస్వీకారం సందర్భంగా స్థానిక చెరువు కట్ట వద్ద నుంచి బస్టాండ్, ఆపై పార్టీ కార్యాలయంవరకుర్యాలీ కొనసాగింది. బస్టాండ్‌లోని దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి ప్రభుత్వ విప్, కడపిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం తదితరులు పూలమాలలు వేసి ఘననివాళులుఅర్పించారు. డా॥ కంచర్ల కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ నృత్యాలు చేశారు.

తెలుగుయువత మండల అధ్యక్షుడిగా కనకరాజ్

కుప్పం, నవంబర్ 13 ప్రభాతవార్త కుప్పం మండల తెలుగుయువత అధ్యక్షుడిగా కూసూరుకు చెందిన కనకరాజ్ ఎంపికయ్యారు. ఈయన ఇదివరకు పంచాయతీ అధ్యక్షుడిగా, బూత్‌ఇన్‌చార్జ్, విఎస్ఎస్‌ఛైర్మన్, కో యూనిట్ ఇన్‌చార్జ్‌గా పనిచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన సిఎం చంద్రబాబునాయుడు, ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥బిఆర్ సురేష్‌బాబు, స్థానిక నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

వైకాపా కార్యకర్తలచే అన్నదానం

కుప్పం, నవంబర్ 13 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ, కుప్పం వైకాపా ఇన్‌చార్జ్ భరత్ జన్మదినం సందర్భంగా వైకాపా కార్యకర్తలు అవినాష్ టీమ్, ముని, ఆనంద్, నాగరాజ్, వినయ్, నవీన్ తదితరులు పట్టణంలో పేదలకు అన్నదానం చేశారు. అలాగే పళ్లు పంపిణీ చేశారు. స్థానిక బస్టాండ్,రైల్వే స్టేషన్ వద్ద ఈ కార్యక్రమం జరిపారు.

శరవేగంగా బార్డర్ దాకా తారురోడ్డు పనులు

శాంతిపురం, నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని ఏడోమైలునుంచి రాళ్లబూదుగూరు మీదుగా కర్ణాటక బార్డర్ దాకా 4.5కోట్లతో చేపట్టిన నూతన తారురోడ్డు పనుల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. గతంలో సిఎం చంద్రబాబునాయుడు హయాంలోనే ఈ మార్గంలో తారురోడ్డు వేశారు. అయితే క్రమేణా రోడ్డు దెబ్బతింది. అనంతరం రోడ్డును ఎవరూ పట్టించుకోలేదు. సిఎం చంద్రబాబు మరలా అధికారంలో వచ్చాక ఇప్పుడు రోడ్డు పనులు చేపట్టారు. యూనిట్ ఇన్‌చార్జ్ ఆర్ఎస్ మణి మాట్లాడుతూ సిఎం ఇచ్చిన హామీ మేరకు రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు.

తెలుగుమహిళ అధ్యక్షురాలిగా చంద్రకళ

శాంతిపురం, నవంబర్ 13 ప్రభాతవార్త కుప్పం నియోజకవర్గ తెలుగుమహిళ విభాగం అధ్యక్షురాలిగా ఎంకెపురంకు చెందిన చంద్రకళ ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥బిఆర్ సురేష్‌బాబు, స్థానిక నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

ఐరాల,నవంబర్ 13 ప్రభాతవార్త: గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి చెందిన సంఘటన మండలంలోని ఐరాల-పాటూరు రోడ్డు పొలకల సబ్‌స్టేషన్ సమీపంలో గురు వారం మధ్యాహ్నం జరిగింది. సంఘటనకు సంభందించి స్థానిక పోలీసులు కథనం మేరకు వివరాలిలావున్నాయి. పొల కల రెడ్డివారిపల్లె బిసి.కాలనీకి చెందిన గిరిబాబు(26) అనే యువకుడు బంగారుపాళ్యం రోడ్డులోని అమరరాజా కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈనేపథ్యంలో కంపెనీలో విధులు ముగించుకుని మోటారు సైకిల్‌పై ఇంటికి తిరిగి వస్తుండగా పొలకల స్టేషన్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీనితో అతనికి తీవ్రగాయాలకు గురై అక్కడిక్కిడే మృతి చెందాడు. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు వున్నారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

వసతిగృహం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

సదుం, నవంబర్ 13 ప్రభాతవార్త : సదుంలోని ఎస్సీ బాలుర వసతి గృహం లోని విద్యార్థులకు ఎంపీడీవో రాధా రాణి, ఎస్సై షేక్షావలి చేతులు మీ దుగా గురువారం దుప్పట్లను పంపిణీ చేశారు. హాస్టల్‌వార్డెన్‌షరీఫ్ భాష తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చలికాలం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వసతి గృహం విద్యార్థులకు 70 మందికి దుప్పట్లను అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం వసతి గృహంలో అందిస్తున్న సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని బాగా చదివి వసతి గృహానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. హాస్టల్ వార్డెన్ షరీఫ్ బాషా పాల్గొన్నారు.

గ్రామకంఠంలో ఉన్నవారికి భూహక్కు పత్రాలు

శాంతిపురం, నవంబర్ 13 ప్రభాతవార్త ప్రభుత్వ ఆదేశాలతో గ్రామకంఠంలో ఉండే వారికి భూహక్కు యాజమాన్య పత్రాలను అందిస్తామని ఎంపిడిఓ పిఆర్ కుమార్ పేర్కొన్నారు. బెళ్లకోగిల గ్రామంలో జరిగిన స్వామిత్వ గ్రామసభలో ఆయన మాట్లాడారు. మండలంలో సుమారు 151 ఎకరాల గ్రామ కంఠం భూముల్లో ఉన్న 7485మందికి భూహక్కు పత్రాల జారీకి చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే సర్వే పూర్తయిందన్నారు. ప్రజలు అందుబాటులో ఉంటూ ఏదేని సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మునెమ్మ, కార్యదర్శి పాల్గొన్నారు. అనంతరం ఎంపిడిఓ అనికెర పంచాయతీలో పిఎంఎవై 2.0సర్వేను పరిశీలించారు.

3.10లక్షలు పలికిన వినాయక సాగర్, గ్లో గార్డెన్ ప్రవేశరుసుం.

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 13 ప్రభాతవార్త కరకంబాడి రోడ్డులోని బొంతాలమ్మ గుడి వద్ద ఉన్న వినాయక సాగర్ పార్కు, గ్లో గార్డెన్ ప్రవేశరుసుము వసూలుకు వేలంలో 3,10,666 రూపాయలు పలికిందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మోర్య తెలిపారు.. కరకంబాడి మార్గంలోని వినాయక సాగర్, గ్లో గార్డెన్ లోనికి ప్రవేశ రుసుము వసూలు చేసుకొనే హక్కులు కొరకు, వినాయక సాగర్ పార్కులోని గేమ్ జోన్ నిర్వహణకు, వినాయక సాగర్ పార్కునకు, స్విమ్మింగ్ పూల్ కు మరియు బొంతాలమ్మ గుడి ప్రక్కన నిర్మించిన షాపులకు వచ్చు సందర్శకుల నుండి పార్కింగ్ రుసుము వసూలు చేసుకొను హక్కు కొరకు, వినాయక సాగర్ పార్కులోని స్విమ్మింగ్ పూల్ నిర్వహణ కొరకు మూడు సంవత్సరముల కాలమునకు లీజు పద్ధతిపై ఇచ్చుటకు సీల్డ్ టెండరు, బహిరంగ వేలమును కమిషనర్ సమక్షంలో గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. ఒక్క టెండరు మాత్రమే వచ్చినది, సదరు టెండరు గెజిట్ లోని నిబంధనలకు లోబడి రానందున వాయిదా వేయడమైనట్లు తెలిపారు. వినాయకసాగర్ పార్కు మరియు గ్లో గార్డెన్ ప్రవేశరుసుము వసూలుకు శరవణ కుమార్ 3.10 లక్షల రూపాయలతో హెచ్చు పాటదారుడుగా నిలిచారు. వినాయక సాగర్ పార్కు, స్విమ్మింగ్ పూల్, షాపింగ్ కాంప్లెక్స్ వచ్చు సందర్శకుల నుండి పార్కింగ్కు టెండరు, బహిరంగ వేలము నందు హెచ్చు పాటదారుడుగా 1.35 లక్షల రూపాయలతో కృష్ణారెడ్డి హెచ్చు పాటదారుడు నిలిచారు. ఇందులో హెచ్చు పాటదారులైన వారికి కేటాయించారు. ఈ వేలం పాటలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ ఎస్. కె.. బాబు, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

హలో మాల చలో మదనపల్లి రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

సదుం నవంబర్ 13 ప్రభాతవార్తఈ నెల 16 ఆదివారం అన్నమయ్య జిల్లా మదనపల్లి లో జరుగు మాలమహానాడు మహాసభను విజయవంతం చేయుటకు మాలలంతా తరలి రావాలని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ అన్నారు. గురువారం ఎస్ఎంపల్లిలో ఆయన ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ మహాసభలకు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సహా మన రాష్ట్రంలోని మాల మేధావులు, సామాజిక కార్యకర్తలు, పాల్గొంటారని చెప్పారు. మాలలకు జరిగిన అన్యాయంపై ప్రశ్నించడంతో పాటు మాలలపై కిరాతకంగా జరుగుతున్న దాడులు సాంఘిక బహిష్కరాలను మాలలపై జరుగుతున్న ఘోర విపత్తులపై ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మండలాల వారీగా మాలలు చైతన్యం పొంది అధిక సంఖ్యలో మహాసభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, చిరంజీవి, సుబ్రహ్మణ్యం, ఆదినారాయణ,లక్ష్మీదేవి రమణయ్య, సహదేవయ్య లక్ష్మమ్మ, వెంకటరమణ, ప్రమీలమ్మ,రెడ్డమ్మ,శంకరయ్య, సిద్ధమ్మ,వెంకటమ్మ,రమణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దోమల నిర్మూలన మనందరి బాధ్యత

కల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త చిన్న కీటకమైన దోమ వలన మానవాళికి అతి పెద్ద ప్రమాదం పొంచి ఉందని, కావున దోమల నిర్మూలన మనందరి బాధ్యతని పీలేరు మలేరియా సబ్ యూనిట్ అధికారి విద్యా సాగర్ పేర్కొన్నారు. పులిచెర్ల గ్రామములోని మహాత్మా గాంధీ జ్యోతిభా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలను ఆరోగ్య సిబ్బందితో కలసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఇటీవల పాఠశాలను సందర్శించినప్పుడు ప్రహరీ గోడ వెనుక వైపు నీటి నిల్వ గల రెండు లోతట్టు ప్రదేశాలను గుర్తించి, అందులో దోమలు వృద్ధి చెందుటకు ఆస్కారం కలదని తమ దృష్టికి తీసుకొని రావడంతో దోమల పెరుగుదలను నియంత్రించుటకై ఆయిల్ బాల్స్ వేశామని తెలిపారు. చుట్టూ పిచ్చి మొక్కలు, ముళ్ళ కంపలు, దారి కూడా సరిగా లేని ప్రదేశం కావడంతో తమ సిబ్బంది శ్రమించి బాల్స్ వేయటం జరిగిందన్నారు. నీటి నిల్వలను కనీసం వారానికి ఒక్కసారైనా శుభ్రం చేసుకోవాలని, శుభ్రం చేయలేని వాటిలో ఇలా ఆయిల్ బాల్స్ వేయటం ద్వారా అందులోని నూనె నెమ్మదిగా నీటిలో విడుదలవుతూ పైన ఒక పొరలాగా పేరుకుపోవడం ద్వారా అందులోని దోమల లార్వాకు ఆక్సిజన్ అందకపోవడంతో అవి మరణిస్తాయని తెలియజేశారు. సిబ్బంది, విద్యార్థినులతో మాట్లాడుతూ దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా మరియు మెదడు వాపు లాంటి ప్రమాదకరమైన జ్వరాలు వ్యాప్తి చెందుతాయని, కావున దోమల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి చంద్రయ్య, ప్రధానోపాధ్యాయులు రాధారాణి, పర్యవేక్షకుడు పురుషోత్తం, ఆరోగ్య సహాయకులు మనోహర్, శివప్రసాద్, రాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధితో సమగ్ర గ్రామాభివృద్ధి సాధ్యం

కల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో సమగ్ర గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ జ్యోతి రెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కావేటి గారి పల్లిలో పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, కార్యదర్శి సురేష్ అధ్యక్షతన ఉపాధి హామీ పథకం 20 26 - 2027 సంవత్సరానికి సంబంధించి ఉపాధి పనుల ప్రణాళిక గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులు గురించి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమేష్ నాయుడు, రామకృష్ణమ నాయుడు, ధనుంజయ నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రసాద్, హరి, శారద, ఉపాధి శ్రామికులు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్టీ ఆశయాలకు అనుగుణంగా నూతన కమిటీలు పనిచేయాలి

–పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్

తవణంపల్లె, నవంబర్ 13 ప్రభాతవార్త: తెలుగు దేశం పార్టీ ఆశయాలకు,లక్ష్యాలకు అనుగుణంగా నూతన కమిటీలు గ్రామస్థాయిలో నాయకులు కార్య కర్తలను సమన్వయం చేసుకుని పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అన్నారు. గురువారం ఐరాల క్రాస్‌లోని సీడీఎం కళ్యాణ మండపంలో ఇటీవల ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన టీడీపీ మండల, గ్రామ, బూత్, కమిటీలు, క్లస్టర్ ఇచ్‌చార్జిలు, కో కన్వీనర్‌ల పదవీ ప్రమాణస్వీకారం కార్యక్రమం ఆట్టహాసంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని వారి చేత పదవీ ప్రమాణం చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ళ చరిత్ర కలిగిన టీడీపీ వెంట ప్రతి ఒక్కరూ వెన్నంటే వుండి ప్రభుత్వం చేపడుతున్న అబివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని అన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన కమిటీలు పార్టీకి అంకిత భావంతో పనిచేస్తూ గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా నియోజకవర్గం పరిధిలోని తవణంపల్లె, బంగారుపాళ్యం, ఐరాల, పూతలపట్టు, యాద మరి మండలాలకు చెందిన నూతన పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి ధరణీనాయుడు, హరిబాబు నాయుడు, దొరబాబు చౌదరి, మురార్జియాదవ్‌లతో పాటు క్లస్టర్ ఇచ్‌చార్జిల చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. బంగారుపాళ్యం ఏఎంసీ ఛైర్మన్ భాస్కర్‌నాయుడు, కాణిపాకం ఆలయ ఛైర్మన్ మణినాయుడు, అరగొండ సింగిల్ విండో ఛైర్మన్ ఎ.రంజిత్‌రెడ్డి, నాయకులు కోదండయాదవ్, జయప్రకా ష్‌నాయుడు, కంప్యూటర్ శివ,హేమచంద్రనాయుడు,జిల్లా అధికార ప్రతినిధి అమర్నా థనాయుడు, నాగరాజులతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యూమోనియా ప్రాణాంతక వ్యాధి

పూతలపట్టు, నవంబర్ 13, ప్రభాతవార్త మండలంలో ఉన్న పి కొత్తకోట పంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వచ్చిన రోగులతో ఐదు సంవత్సరాలు కంటే ఎక్కువ వయసు గల పిల్లలలో మరణాలు సంభవించారని కారణం న్యూమోనియా వ్యాధి వైదధికారి డాక్టర్ కోమలి తెలిపారు. ఆమె రోగులతో మాట్లాడుతూ ఊపిరితిత్తులకు విపరీతమైన శ్రమ కల్పించే న్యూమోనియా వ్యాధి జాగ్రత్తగా ఉండాలి సూచించారు న్యూమోనియా ప్రాణాంతక వ్యాధి అని ముఖ్యంగా చిన్నపిల్లల వృద్ధులు దీర్ఘకాలిన వ్యాధులు ఉన్నవారు ధూమపానం చేసేవారు, ఈ వ్యాధికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉందన్నారు. చలికాలంలో న్యూమోనియో ఎక్కువ వ్యాపిస్తుందని చెప్పారు తీవ్ర జ్వరం జలుబు దగ్గు విశ్వాసలో ఇబ్బంది దొక్కలు ఎగరవేయటం సాధారణమందులతోతగ్గకపోవడంవంటిలక్షణాలుకనబడితేవెంటనేవైద్యులనుసంప్రదించాలని సూచించారు.

మార్కెటింగ్ శాఖ ఆదాయం పెంపుకు చర్యలు

– కడప ఆర్జెడీ సుధాకర్



చిత్తూరుహెల్త్, నవంబర్ 13 ప్రభాతవార్త: జిల్లాలో మార్కెటింగ్ శాఖ ఆదాయం మరింత పెంచడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ కడప ఆర్జెడీ సుధాకర్ అన్నారు. మార్కెటింగ్ శాఖ ఎడి కార్యాలయంలో గురువారం జిలాలోని మార్కెటింగ్ కమిటీల కార్యదర్శులతో కడప ఆర్జెడీ సుధాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ డిడి లావణ్య, మార్కెటింగ్ శాఖ ఎడి పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కడప ఆర్జెడీ సుధాకర్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీల ఆదాయం పెంచాల్సిన బాధ్యత సంబంధిత మార్కెట్ కమిటీల కార్యదర్శులపై వుందన్నారు. ప్రస్తుతం జిల్లాలోని సోమల, రొంపిచెర్ల, ఎస్ఆర్‌పురం, పెనుమూరు, నగరి మార్కెటింగ్ కమిటీల్లో ఆదాయం దారుణంగా పడిపోయిందన్నారు. గతంలో ఈ కమిటీల ద్వారా ఎక్కువ ఆదాయం వచ్చేదని ఆ ఆదాయంతో పోల్చితే ప్రస్తుతం ఈ కమిటీల్లో ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందన్నారు. నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో ఈ మార్కెటింగ్ కమిటీలు దారుణంగా వెనుకబడ్డాయన్నారు. నిర్ధేశించిన ఆదాయ లక్ష్యాలను చేరుకోవడానికి మార్కెట్ కమిటీలు శాయశక్తుల కృషి చేయాలన్నారు. అలాగే డిసెంబర్ నెల నుండి నాలుగు నెలల పాటు విజిలెన్స్ విధులు వుంటాయని, ఈ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆర్జెడీ కార్యదర్శులను ఆదేశించారు. మార్కెట్ కమిటీల అభివృద్ధిపై ఓ వైపు దృష్టి సారిస్తూనే మరోవైపు ఆడిట్ పూర్తి చేయాలన్నారు. తమిళనాడు రాష్ట్రం నుండి ధాన్యం చిత్తూరు జిల్లాకు రాకపోవడంతో మార్కెట్ కమిటీల ఆదాయం కొంత మేరకు తగ్గిందని ఆయన అంగీకరించారు. ఈ ఆదాయం సర్దుకోవడానికి మార్కెట్ కమిటీలు ప్రత్యామ్నాయ మార్గాలు చేపట్టి మార్కెట్ కమిటీలను ఉన్నతంగా తీర్చిదిద్దడానికిచర్యలుతీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీల కార్యదర్శులు పాల్గొన్నారు.

నేటి సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్ష వాయిదా

చిత్తూరుహెల్త్, నవంబర్ 13 ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో శుక్రవారం జరుగాల్సిన సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్ష-1ను జిల్లా విద్యాశాఖ వాయిదా వేసింది. దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పాఠశాలల్లో బాలల దినోత్సవం నిర్వహించాల్సి వుండటంతో ఈ పరీక్షను జిల్లా విద్యాశాఖ వాయిదా వేసింది. వాయిదా వేసిన సమ్మేటివ్ అసెస్మెంట్-1 పరీక్షలు 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు ఈ నెల 17వ తేదీ, 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఈ నెల 20వ తేదీన పరీక్ష నిర్వహించనున్నారు.

వేలాది మామిడి రైతులతో కలెక్టరేట్ ముట్టడి

చిత్తూరు, నవంబర్ 13 ప్రభాతవార్త: మామిడి సీజన్‌లో మామిడి కాయలు సరఫరా చేసిన రైతులకు ఇప్పటికీ పలు పల్ప్‌ఫ్యాక్టరీలు ప్రభుత్వం నిర్ణయించిన మేరకు చెల్లింపులు చేయకపోవడంతో డిసెంబర్ నెలలో వేలాది మామిడి రైతులతో కలెక్టరేట్‌ను ముట్టడించాలని జిల్లా రైతు సంఘం కార్యవర్గ సమావేశం నిర్ణయించింది. జిల్లా ఎస్టీయు కార్యాలయంలో గురువారం జిల్లా రైతు సంఘ కార్యవర్గ సమావేశం అధ్యక్షులు మునీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మునీశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బంగారు మురళీలు మాట్లాడుతూ మామిడి రైతులకు పల్ప్ ఫ్యాక్టరీలు కేజీకి రూ.8 చెల్లించాల్సి వుందని, ఈ బకాయిలను పల్ప్ ఫ్యాక్టరీలు సత్వరం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మామిడి కాయలను పల్ప్ ఫ్యాక్టరీలకు సరఫరా చేసిన రైతులకు కేజీకి రూ.8 చెల్లించాలని ప్రభుత్వం పేర్కొంటున్నప్పటికీ పల్ప్ ఫ్యాక్టరీలు లెక్క చేయడం లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఆదేశాలను లెక్క చేయని పల్ప్ ఫ్యాక్టరీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నాయకులు ప్రశ్నించారు. ప్రభుత్వం జిల్లాలోని 40 వేల మామిడి రైతుల పక్షమా! లేక 40 పల్ప్ ఫ్యాక్టరీల పక్షమా! అని తేల్చుకోవాలని ఆల్టిమేటం జారీ చేశారు. మామిడి కేజీకి రూ.8 చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించినా ఇప్పటికీ చెల్లించని పల్ప్ ఫ్యాక్టరీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వం చేతకానితనంగా వ్యవహరిస్తుందని భావించాల్సి వస్తోందన్నారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర దొంగలు దోచుకుంటున్నారని నాయకులు ఆరోపించారు. ఈ సమావేశంలో జిల్లా రైతు సంఘ నాయకులు హేమలత, సంజీవరెడ్డి, మునిరత్నంనాయుడు, ఉమాపతినాయుడు, బెల్లంకొండ శ్రీనివాసులు, భారతమ్మ, మోహన్‌రెడ్డి, సందీప్, జయదేవయ్య, చెంగల్రాయరెడ్డి, వెంకటాచలం నాయుడు, త్యాగరాజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ప్రజాసమస్యలపై వెంటనే స్పందించాలి : పార్వతి

చౌడేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే స్పందించాలని తహశీల్దార్ పార్వతి అన్నారు. స్థానిక కార్యాలయంలో సమస్యలతో వస్తున్న రైతులు, ప్రజలకు పరిష్కార దిశగా చర్యలు తీసుకొన్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులతో ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతులకు అందుబాటులో వుండాలన్నారు. అనంతరం జిల్లా కేంద్రం నుంచి వచ్చిన పిజిఆర్ఎస్ సమస్యలతోపాటు స్థానికంగా రైతుల నుంచి వినతులను ఆయా అధికారులకు సిఫారస్సు చేసి పరిష్కార దిశగా చర్యలు తీసుకొన్నారు. రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రంధాలయ వారోత్సవాలు

చౌడేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త మండల కేంద్రమైన చౌడేపల్లిలో 58వ గ్రంధాలయ వారోత్సవాలను ఈనెల 14నుంచి నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ సోమశేఖర్ తెలిపారు. స్థానిక గ్రంధాలయంలో ఈనెల 20వరకు రోజువారీగా వివిధ కార్యక్రమాలు జరుగుతాయనీ, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆవులపల్లి పంచాయతీలో ఒంటరి ఏనుగు హల్ చల్

సోమల నవంబర్ 13 (ప్రభాతవార్త) సోమల మండలం ఆవులపల్లి పంచాయతీలో మంద నుంచి వేరుపడిన ఒంటరి ఏనుగు హల్ చల్ చేస్తుంది. గత రెండు రోజులుగా పట్రపల్లి, కొత్తూరు, వంగసానివారిపల్లి తదితర గ్రామాల సమీప ప్రాంతంలోని పంటపొలాలపై పడి పంటలను ధ్వంసం చేస్తుంది. 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీలో కొందరు దుండగులు వెదురు అక్రమంగా తరలించేందుకు కూలీలను గుంపులుగా తీసుకువెళ్లి అడవిలో ఉన్న ఏనుగును తరిమి వేయడంతో ఇది పగటి పూటే పంటప

రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న ఎంపి

శ్రీకాళహస్తి,నవంబర్ 13 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఎంపి హరీష్ ద్వివేది కుటుంబసభ్యులతో కలసి రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించు కున్నారు.వారు ఇక్కడకు రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఆలయ ప్రోటోకాల్ ఎఇఒ మోహన్,ఎపిఆర్‌ఓ రవి వేదపండితులతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఎంపిద్వివేది తాము రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరగా సహస్రలింగేశ్వరాలయం వద్ద ప్రత్యేక విఐపి టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించారు. పూజల అనంతరం వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం,మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందించారు.

అవదూత ఆరాధనోత్సవాలు

శ్రీకాళహస్తి,నవంబర్ 13 ప్రభాతవార్త శ్రీకాళహస్తిలోని భరద్వాజ తీర్థంలో గురువారం సత్యవ్రత భాస్కరక్షేత్ర అన్నదాన ట్రస్ట్ అధ్యక్షులు గరికపాటి రమేష్‌బాబు,గరికపాటి చంద్ర వారి కుటుంబసభ్యులు అవదూత శివశంకర వేణుగోపాలస్వామి 48వ ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేణుగోపాలస్వామి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూజలుజరిపారు. గతంలో గరికపాటి రామంచద్రయ్య నిర్వహించే వారు. ఆయన కాలం తరువాత వారి వారసులు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాలు ప్రతి ఏడాది కార్తీక మాసంలో వస్తుంది.ఈ నేపథ్యంలో గురువారం భారి ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. అవదూత వేణుగోపాలస్వామి ఆరాధనోత్సవాలకు పట్టణం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచిభక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.అన్నదాన కార్యక్రమాల్లో మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు కోలా ఆనంద కుమార్,ధర్మకర్తలమండలిచైర్మెన్‌కొట్టెసాయిప్రసాద్,ప్రస్తుత భోర్డు సభ్యురాలు కోలా విశాలాక్షి పాల్గొన్నారు.

టాయిలెట్స్ నిర్మించారు. ప్రారంభోత్సవం మరిచారు.

శ్రీకాళహస్తి,నవంబర్ 13 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయం లక్షలు వెచ్చించి భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న సదుపాయాలు ఆచరణలో అమలు చేయక విమర్శలు మూటగట్టుకుంటున్నారని హిందూ ధార్మిక పరిషత్ మండలి గురువారం ఆలయ చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్‌కు వినతి పత్రం అందించారు. మూడు సంవత్సరాల క్రితం భరద్వాజ తీర్థంలో భక్తుల సౌకర్యార్థం లక్షలు రూపాయలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడు ప్రారంభించకపోవటంతో ఇవి ముళ్ళ పొదలు పిచ్చిమొక్కల మధ్య కనుమరుగౌతుందనివివరించారు.శ్రీకాళహస్తిలోని భరద్వాజతీర్థానికి నేడు ఎంతో ప్రాధాన్యత వచ్చిందని ఇక్కడ భక్తుల సౌకర్యార్థం 125 గదుల సత్రాలు టిటిడిచే నిర్మించిన డార్మెంటరీలున్నాయని ఇక్కడకు పట్టణంలోని జనాభా ప్రతి రోజూ యాహళికి వస్తుంటారన్నారు.అంతేకాక ప్రతి రోజూ వేకువ జామున ఇక్కడ పట్టణానికి చెందిన వందలాది మంది వాకింగ్‌కు వస్తుంటారు. అలాంటి చోట లక్షలు వెచ్చించి నిర్మించిన టాయిలెట్స్‌ను గాలికి వదలిపెట్టడం గుర్తించి వాటిని ప్రారంభించాలని ధార్మిక పరిషత్ సభ్యులు జి.రమేష్.చిలకా రంగయ్య.కన్నా వెంకటేశ్వర్లు పరిశీలించారు.

పరశురామేశ్వరుని సేవలో అంకయ్య చౌదరి

శ్రీకాళహస్తి రూరల్, నవంబర్ 13 గుడిమల్లంలో వెలసిన త్రిమూర్తుల సేవలో గురువారం తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిశీలకులు అంకయ్య చౌదరి పాల్గొన్నారు. శ్రీకాళహస్తి నియోజకెవర్గంలో పార్టీ బలోపేతంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన సమీక్షిస్తున్నారు. ఆయన ఆలయానికి రాగా మాజీ చైర్మెన్ బత్తల గిరినాయుడు, ఆలయ ఇఒ రామచంద్రారెడ్డిలు ఆయనకు ప్రధాన ద్వారం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. ఆయన స్వామి వారి అభిషేక సేవలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన చైర్మెన్ కలసి ఆలయానికి వచ్చిన వందలాది మంది భక్తులకు దర్శనాల పై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భక్తులు శ్రీకాళహస్తి,తిరుపతి నుంచి బస్సులను ఏర్పాటు చేస్తే బాగుంటుదని తమ అభిప్రాయాలను తెలిపారు.

రోటరీ క్లబ్ యూత్ యాక్టివిటీస్‌లో ఎంజిఎం విద్యార్థుల ప్రతిభ

శ్రీకాళహస్తి,నవంబర్ 13 ప్రభాతవార్త శ్రీకాళహస్తి రోటరీ క్లబ్ నిర్వహించిన యూత్ యాక్టివిటీస్ 2025 పోటీల్లో ఎంజిఎం పాఠశాల విద్యార్థులు విజేతలయ్యారని వారిని గురువారం పాఠశాల డైరెక్టర్ గుడ్లూరుఐశ్వర్య తెలిపారు. సీనియర్ల డ్రాయింగ్ పోటీల్లో పదవ తరగతి చదువుతున్న టి.హర్షవర్ధన్ ద్వితీయ బహుమతిని గెల్చుకున్నారు. మెమెంటోతో పాటు రూ.2వేలు నగదు బహుమతి గెల్చుకున్నారు. అలాగే స్పిచ్‌లో ఏడవ తరగతి చదువుతున్న ఉన్నతి సాయి జూనియర్స్‌లో మొదటి బహుమతి ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో జూనియర్స్‌లో ఒరెండవ బహుమతి ద్వితీయ పోటీల్లో పర్నికా సంతోషిని గెల్చుకున్నారు.కన్నోలేషన్ బహుమతిని జూనియర్స్‌లో వి.శశాంక్ సీనియర్స్ ఫ్యాన్సీ డ్రెస్‌లో మహావీన్ సుల్తానాలు బహుమతులు గెల్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంజిఎం డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య అభినందిస్తూ సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాయుడు పాల్గొన్నారు.

వైభవంగా మండల పార్టీ అధ్యక్షుని ప్రమాణం

తొట్టంబేడు,నవంబర్ 13 ప్రభాతవార్త తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా మాజీ పాలసరఫరా సంఘ చైర్మెన్ రావిళ్ల మునిరాజానాయుడు ప్రమాణ స్వీకారం చేసారు. పార్టీ అధ్యక్షుడుగా నెలకు పైగా అయినా ఎందుకో ప్రమాణ స్వీకారం చేయలేదు. గురువారం పార్టీ కార్యాలయంలో కొత్తగా ప్రకటించిన అధ్యక్షులచే ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమాలకు అతిధిగా నియోజకవర్గ పరిశీలకులు అంకయ్య చౌదరి హాజరయ్యారు.ఆయనతో పాటు మండల గ్రామ,వార్డు అధ్యక్షులు,క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలు బూత్ లెవల్ ఏజెంట్లు ప్రమాణం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఇస్తామన్నారు.అందరం కలసి పని చేస్తే పార్టీకి మంచి పేరు వస్తుందన్నారు. ఇక తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా గాలిమురళి నాయుడు 15 సంవత్సరాలు పని చేసారని ఆయనసేవలు విస్మరించమన్నారు.ఆయన కృషి వల్లనే పార్టీ సజీవంగా ఉందన్నారు.ఈ కార్యక్రమాల్లో మండల తెలుగుదేశం కార్యకర్తలు హాజరయ్యారు.ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తికి చెందిన రవీంద్రరెడ్డి, ఢిల్లిబాబు,ఏర్పేడు మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజనాయుడు, అంక్షిత కృష్ణయాదవ్ మండల పార్టీ నాయకులు మునిరాజానాయుడును దుశ్శాలువలతో పూల మాలలతో ముంచెత్తారు.

14న దివ్యాంగుల సర్టిపికేట్లు



తొట్లంబేడు, నవంబర్ 13 ప్రభాతవార్త తొట్టంబేడు మండల పరిధిలోని దివ్యాంగులకు వైకల్య నిర్ధారణ 14 నుంచి జారి చేయబడుతుందని ఎంపిడిఓ సురేంద్రనాథ్ గురువారం తెలిపారు. ముందుగా సదరన్ స్టాట్ బుకింగ్ ప్రారంభించనున్నట్లు వివరించారు.ఈ మేరకు తొట్టంబేడు మండలంలోని అర్హులై దివ్యంగులకు నవంబర్, డిసెంబర్ నెలలకు సంబంధించిన గ్రామ సచివాలయాలలో శ్లాట్‌బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. సెకండరీ హెల్త్ కేర్ డైరెక్టర్ అందించిన మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపిడిఓ వివరించారు. సదరం సర్టిఫికేట్లు తీసుకుంటే వికలాంగుల పెన్షన్లు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు.

కొన్నలిలో స్వమిత్వ సమావేశం

తొట్టంబేడు,నవంబర్ 13 ప్రభాతవార్త మండలంలోని పెన్నల పాడు పంచాయతీలోని కొన్నలి గ్రామంలో గురువారం స్వమిత్వ మహిళా సమావేశం నిర్వహించారు. డిజిటల్ డెవలప్‌మెంట్ అధికారి ఎం.సుస్మిత మాట్లాడుతూ గ్రామాల్లో మహిళల పొదుపు కుటుంబానికే కాకుండా గ్రామానికి రక్ష అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. సచివాలయ ఉద్యోగులు, సర్పంచ్‌లు తెలుసుకొని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నేడు ప్రభుత్వం నిరుపేదల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుంది.వాటిని సద్వినియోగం చేసుకోవాలంటే ప్రజలకు అవగాహన కల్గి ఉండాలని సూచించారు.ఈ గ్రామ సభలో డెప్యూటి ఎంపిడిఓ గిరిధర్, పంచాయతీ కార్యదర్శి హరిబాబు సర్పంచ్,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని యువకుడి దుర్మరణం

పుత్తూరు రూరల్, నవంబరు 13 ప్రభాతవార్త: పుత్తూరు మండలం టీఆర్ కండ్రిగ కాలనీ సమీపంలో ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరనం చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు... టీఆర్ కండ్రిగకుచెందిన నిఖిల్(18) అనే యువకుడు పుత్తూరుకు వెళ్లి కూరగాయలు కొనుగోలు చేయడానికి ఆటోకోసం బస్టాప్ వద్ద నిలబడి ఉండగా ఆ సమయంలో వీఎస్ఎస్ పురం వైపు నుంచి పుత్తూరు దిశగా అతి వేగంగా, వచ్చిన ట్రాక్టర్ అతనిని ఢీకొనింది. ఈ ప్రమాదంలో నిఖిల్ ఎడమ తొడ భాగం, ఛాతి భాగంలో తీవ్ర గాయాలతో రక్త స్రావం ఎక్కువగా కావడంతో స్థానికులు అతన్ని వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించగా అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు 108 ద్వారా తీసుకెళ్ళగా మధ్యాహ్నం వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి విజయకుమార్ సాయంత్రం 5 గంటల సమయంలో పుత్తూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా స్వామివారి కళ్యాణం

చైర్మన్ చంద్రశేఖర్ నాయుడు

పాకాల, నవంబర్ 13, ప్రభాతవార్త నవంబర్ 26 వ తేదీ సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా పాకాల మండలం ఊట్లవారి పల్లిలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణం నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ సోంపల్లి చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా బోర్డు మెంబర్ నరేంద్రబాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆయన సతీమణి పులివర్తి సుధా రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ కళ్యాణోత్సవంలో పాల్గొనదలచిన భక్తులు 1500 రూపాయలు చెల్లించి పాల్గొనవచ్చునన్నారు. పాల్గొనదలచిన భక్తులు సాంప్రదాయ వస్త్రములు మాత్రమే ధరించాలని పూజా సామాగ్రి తేవాలని నిర్బంధం లేదన్నారు. కళ్యాణోత్సవంలో హాజరైన వారికి దేవస్థానం తరపున ప్రసాదాలు, మహిళలకు పసుపు ద్వారము, పసుపు కుంకుమ, కొబ్బరికాయ, జాకెట్టు పురుషులకు కండువా ఆలయం తరుపున అందజేయడం జరుగుతుందన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖఅధికారి

కేవీబీపురం, నవంబరు 13 ప్రభాతవార్త: కేవీబీపురం మండలంలోని ఓల్లూరు గ్రామ సమీపంలో రాయల చెరువుకు గండి పడడంతో ఏర్పడిన వరదలవల్ల ప్రభావితమైన అంగన్‌వాడీ కేంద్రాల పరిస్థితులను సమీక్షించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా స్త్రీశిశు సంక్షేమ శాఖ అధికారి వసంతాభాయ్, పిచ్చాటూరు ప్రాజెక్టు సీడీపీవో సౌభాగ్యమ్మ, సూపర్‌వైజర్లు కల్పలత, రాజేశ్వరిలు అంగన్‌వాడీకేంద్రాలను పర్యవక్షించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీకేంద్రం వద్ద నిలిచిపోయిన నీరు, పేరుకుపోయిన బురదను పారిశుధ్య సిబ్బంది సహకారంతో తొలగించే పనులను పర్యవేక్షించారు. గర్భవతులు, బాలింతలు పిల్లల యొక్క సంరక్షణ, పౌష్టికాహార సరఫరా గురించి వివరాలను తెలియజేశారు. వరద నీటితో దెబ్బతిన్న రికార్డులు, కుర్చీలు, బెంచీలు, ప్రీ స్కూలుకి సంబంధించి బుక్స్, ప్లే మెటీరియల్స్, వంట సామగ్రి పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని అంగన్‌వాడీ టీచర్లకు వారు హామీ ఇచ్చారు. కేవీబీ పురం పీహెచ్‌సీ డాక్టర్ రామయ్య మాట్లాడుతూ పిల్లలకు వారి తల్లిదండ్రులకు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

కళత్తూరులో జరిగిన సంఘటన నన్ను కలిచివేసింది: అమరావతి

కేవీబీ పురం,నవంబరు 13 ప్రభాతవార్త: కేవీబీ పురం మండలం ఓల్లూరు రాయలచెరువు తెగడంతో సర్వం కోల్పోయిన కళత్తూరు గ్రామ పంచాయతీకి శ్రీకాళహస్తికి చెందిన పిళ్లారి ఫౌండేషన్ అధినేత అమరావతి కేవీబీ పురం మండలం కళత్తూరు గ్రామానికి విచ్చేసి దుప్పట్లు, చీరలు, లుంగీలు ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఇలాంటి విపత్తు జరగడం చాలా బాధాకరమని, ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని తెలియజేశారు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి అవసరం సురేష్‌రెడ్డి, జనసేన అధ్యక్షుడు థామస్, కేవీబీ పురం మండలం జిల్లా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాదు, కమిటీ సభ్యులు నాగలక్ష్మి, వాణిజ్య విభాగ అధ్యక్షులు చంద్రయ్యనాయుడు, మాజీ సర్పంచ్ వెంకటేష్,నాగరాజురెడ్డి,మధు, బూత్ ఇన్‌చార్జి వెంకటేష్, వినీత్, స్టాలిన్, విమల్, గుణ,గ్రామ యువత పాల్గొన్నారు.

విద్యుత్ బాధిత కుటుంబానికి రూ.85 వేల ఆర్థిక సాయం

సత్యవేడు, నవంబరు 13 ప్రభాతవార్త: సత్యవేడు విద్యుత్‌శాఖ పరిధిలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తూ విద్యుత్‌షాక్‌కి గురై ఇటీవల మృతి చెందిన సుబ్రహ్మణ్యం బాధిత కుటుంబానికి సంబంధించిన విద్యుత్ శాఖ సిబ్బంది 85 వేలు ఆర్థిక సాయాన్ని అందించి ఉదారత్వాన్ని చాటుకున్నారు. గురువారం తమ సిబ్బందితో విద్యుత్ శాఖ ఏఈ వాసుదేవయ్య అలిమేలు మంగాపురం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ యజమానురాలు రేవతికి 85 వేలు సొమ్మును అందించారు. ఈ సందర్భంగా ఏఈ వాసుదేవయ్య మాట్లాడుతూ సత్యవేడు విద్యుత్‌శాఖపరిధిలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సుబ్రహ్మణ్యం మృతి చెందడం బాధాకరమన్నారు. ఇప్పటికే విద్యుత్‌శాఖపరంగా బాధిత కుటుంబానికి అందాల్సిన సొమ్ముకు సంబంధించి నివేదికను ఉన్నతాధికారులకు పంపడం జరిగిందన్నారు. కాగా నాగలాపురం విద్యుత్‌శాఖ డివ్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్‌తో సహా స్థానిక విద్యుత్‌శాఖ సిబ్బంది 18 మంది నుంచి సేకరించిన సొమ్మును బాధిత కుటుంబానికి అందించి సిబ్బంది ఉదార స్వభావాన్ని చాటుకోవడం జరిగింది.స్థానిక విద్యుత్‌శాఖ సిబ్బంది శేఖర్, మురగయ్య, లోకయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కౌశల్‌ప్రతిభా అన్వేషణ పోటీల్లో కేవీబీ పురం విద్యార్థుల హవా

కేవీబీ పురం, నవంబరు 13 ప్రభాతవార్త: 2025-26 విద్యా సంవత్సరం జాతీయ స్థాయి కౌశల్‌ప్రతిభా అన్వేషణపోటీల్లో కేవీబీపురం విద్యార్థులు కె.వైభవ్(8వ తరగతి), కె.ప్రజ్వల్‌రాజ్(9వ తరగతి), టి.జగన్(10వ తరగతి) మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎన్నికయ్యారు. స్టేట్ లెవెల్ పోటీలు జాతీయ వేదిక భారతీయ విజ్ఞాన సమ్మేళన తిరుపతిలో జరగనున్నాయి. ఇది మన విద్యార్థులకే ప్రతిభా పాటవాలను నిరూపించుకోటానికి ఒక చక్కటి వేదిక అన్నారు. క్విజ్, రీల్స్ కాంపిటీషన్ పోస్టర్ ప్రజంటేషన్ పోటీలను నిర్వహించారు. కేవీబీపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు క్విజ్ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో సైన్సు, గణితంకు సంబంధించిన అనేక అంశాలను పరీక్షించారు. ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ విధంగా అన్ని పోటీ పరీక్షల్లో ముందుండి జాతీయస్థాయిలో రాణించి అంతర్జాతీయ ప్రమానాలను అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సత్య సుబ్రహ్మణ్యం, నాగరాజు, బాబు, కృష్ణ, భవన్, ప్రకాష్, విజయభాస్కర్, విజయ పాల్గొన్నారు.

నేటి నుండి గ్రంధాలయ వారోత్సవాలు

గ్రంథాలయ అధికారి ఎ.రెడ్డెమ్మ

చంద్రగిరి, నవంబర్ 13 ప్రభాతవార్త: స్థానిక పాతపేటలోని గ్రంధాలయంలో శుక్రవారం నుండి గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంధాలయ అధికారి ఎ.రెడ్డెమ్మ తెలిపారు. ఇందులో భాగంగా 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంధాలయ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ఉద్యమకారుల వారిని స్మరించుట, 17న కవి సమ్మేళనం, 18న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 19న దిశ చట్టంపై విద్యార్థులకు అవగాహన, 20న వ్యాసరచన పోటీలలో రాణించిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం జరుగుతుందన్నారు. పాఠకులు గ్రంధాలయ వారోత్సవాలలో పాల్గొని సభ్యులుగా చేరాలని కోరారు.

శ్రీశక్తి పీఠంలో కాలభైరవ నవరాత్రి ముగింపు ఉత్సవాలు



రామచంద్రాపురం, నవంబర్ 13 ప్రభాతవార్త: రాయలచెరువు కట్ట సమీపంలో వెలసియున్న శ్రీశక్తి పీఠంలో కాళభైరవ నవరాత్రి ఉత్సవాలు గురువారం తో ముగిశాయి. ఈ సందర్భంగా కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద మహాభారతి స్వామి ఆధ్వర్యంలో మంత్ర మహేశ్వరీ రమ్యానంద భారతి కాళభైరవ స్వామికి 108 రకాల సుగంధద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నూతన వస్త్రాలు ధరింప జేసి, పలురకాల పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పీఠం ఆవరణలో కాళభైరవ దీక్ష చేపట్టిన 350 మంది భక్తులచే మంత్రమహేశ్వరీ దీక్షను విరమింపజేశారు. పీఠానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

నేటి నుంచి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

పుత్తూరు రూరల్, నవంబరు 13 ప్రభాతవార్త:

పుత్తూరు శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని నేడు 14వ తేదీ నుంచి 20 తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ సిబ్బంది తెలిపారు. నేడు శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభోత్సవం, బాలల దినోత్సవం నిర్వహించబడుతుందన్నారు. 15న పుస్తకప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్.ఆర్.రంగనాథన్ ప్రముఖులను స్మరించుట, 17,18 తేదీలలో వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 19న మహిళా దినోత్సవం, 20న వివిధ రకాల పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయబడుతుందని వారు తెలియజేశారు.

పార్టీ కోసం పని చేసిన వారికి పెద్దపీట!

శ్రీకాళహస్తి,నవంబర్ 13 ప్రభాతవార్త శ్రీకాళహస్తి తెలుగుదేశం మైనారిటి సెల్ పగ్గాలను స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంటకసుధీర్‌రెడ్డి కరీంకు అంధించారు.గురువారం పార్టీ కార్యాలయంలో పదవులు అందించిన వారితో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు అంకయ్య చౌదరి హాజరయ్యారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మైనారిటీలంటే తనకు ఎంతో గౌరవం అన్నారు.అయితే పార్టీ కోసం తన కోసం అహర్నిలు పాటు పడ్డ మైనారిటిలకు అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. కాగా మైనారిటి ముస్లిం సామాజికాభివృద్ధికి షాదీమహాల్స్, ఈద్‌గాహలు ఏర్పాటు చేసారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం మౌజన్లు, పేష్‌ఇమాంలకు ప్రభుత్వం జీతాలిచ్చేందుకు ప్రత్యేకంగా నిధులు మంజూరుచేస్తూ ఉత్తర్వులు జారి చేసిందన్నారు.ఈ సందర్భంగా కరీం మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డవారికి శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి గుర్తింపు ఇస్తున్నారన్నారు.పార్టీలో సీనియర్లు, ఎన్నికల్లో తన కోసం పని చేసిన వారికి గుర్తింపులో సుదీర్‌రెడ్డి చొరవ మరువరానిదన్నారు.తాను కలలో కూడా ఊహించలేదన్నారు.కష్టపడి పని చేసి పార్టీకి ఎంఎల్‌ఏకు మంచిపేరు తెస్తామన్నారు.

తిరుపతి డివిజన్

రైతులకు అందుబాటులో యూరియా

-మండల వ్యవసాయాధికారి ఏవి సుబ్బారావు

తిరుపతిరూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలంలోని రైతులకు యూరియా అందుబాటులోకి ఉన్నట్లు మండల వ్యవసాయాధికారి ఏవి సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని నాలుగు రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా పంపిణి చేయనున్నట్లు వెల్లడించారు. గొల్లపల్లి రైతు సేవా కేంద్రంలో గురువారం మధ్యాహ్నం నుంచి పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 14న తనపల్లి, దుర్గసముద్రం రైతు సేవా కేంద్రాలలో ఉదయం 10:30గంటల నుంచి పంపిణి చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 15న ఉదయం 10గంటలకు బ్రాహ్మణపట్టు రైతు సేవా కేంద్రం లో పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. యూరియా కోసం రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డుల జిరాక్స్, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నెంబర్‌తో పాటు రావాలని సూచించారు. బయోమెట్రిక్ ధృవీకరణ అనంతరమే యూరియా ఇవ్వబడునని తెలిపారు. ఎకరానికి మూడు బస్తాలను యూరి యాను మూడు విడతలలో ఇవ్వబడునని తెలిపారు. అధిక మోతాదులో యూరియా వాడకంతో చీడపీ డలు పెరిగి పంట దిగుబడులు తగ్గుతాయని, నేల స్వభావం మారుతుందని తెలిపారు. నానో యూరి యా, నానోడిఏపి ఎరువులు, ప్రవేట్ ఎరువుల దుకాణాలలో లభిస్తున్నాయని తెలిపారు. పంట నాటిన 20-30 రోజుల తర్వాత ఎకరానికి అరలీటరు నానో యూరియా స్ప్రే చేస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు.

రేపు ఎక్సైజ్ నేరములలో జప్తు చేయబడిన వాహనాలు వేలం

తిరుపతిరూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త: ఎక్సైజ్ నేరములలో జప్తు చేయబడిన కారు, ద్విచక్ర వాహనాలను ఈనెల 15న బహిరంగ వేలం వేయబడునని తిరుపతిరూరల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నరసా నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో రేణిగుంటలో ఉన్న ఐఎంపిఎల్ డిఫాట్ వద్ద కారు బహిరంగ వేలం వేయబడునని తెలిపారు. అనంతరం తిరుపతిరూరల్ ఎక్సైజ్ స్టేషన్ వద్ద ద్విచక్రవాహనాలను బహిరంగ వేలం వేయబడునని తెలిపారు. ఇతర వివరాలకు 9440902543 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

గ్రేటర్‌లో వెంకటపతినగర్‌ను విలీనం చేయం

- పంచాయతీ వార్డు సభ్యులు, ప్రజలు ఏకవాక్య తీర్మానం

తిరుపతిరూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త: గ్రేటర్ తిరుపతిలో వెంకటపతినగర్ గ్రామ పంచాయతీని విలీనం చేయమని ప్రజలు, ప్రజాప్రతినిధులు ఏక స్వరంతో వ్యతిరేకత వ్యక్తం చేసారు. పంచాయతీగా ఉంటేనే స్థానిక అభివృద్ధి వేగంగా సాగుతుందని, గ్రేటర్‌లో విలీనం చేస్తే ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతుందని గ్రామసభలో స్పష్టం చేసారు. గురువారం గ్రామ సర్పంచ్ వై.సుబ్రమణ్యం యాదవ్ (చిన్నియాదవ్) ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. గ్రేటర్‌లో పంచాయతీని విలీనం చేయాలా వద్దా అనే అంశంపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. గ

గూడూరు డివిజన్

తారు రోడ్డు వేయండి మహాప్రభో!

డక్కిలి, నవంబరు 13 ప్రభాతవార్త : డక్కిలి మండలం కమ్మవారిపల్లి దళితవాడ నుంచి యల్లావజ్జల పల్లి వరకు ఉన్న మట్టి రోడ్డు స్థానంలో తారు రోడ్డు వేయాలని అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు కోరుతున్నారు. యల్లావజ్జలపల్లి నుంచి కమ్మవారిపల్లి గిరిజనవాడ, నక్కలకాలనీ, దళితవాడ వరకు సమారు 3కిలోమీటర్లు దూరం ఉంది. ఈరోడ్డును తారురోడ్డుగా మార్చాలని పలు సార్లు ఆప్రాంత వాసులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు అందించారు. అయినా ఆ రోడ్డుకు మోక్షం కలగడం లేదని ప్రజలు వాపోతున్నారు. వర్షం వస్తే ఈమార్గంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో 108 వాహనం కూడా వచ్చే పరిస్థితి కూడా లేకుండా ఉందని వారు చెబుతున్నారు.ఇప్పటికైనా ఈరోడ్డును తారు రోడ్డుగా మార్చాలని వారు కోరుతున్నారు.

పారిశుధ్యం ప్లాస్టిక్ నిషేధంపై కళా ప్రదర్శన

శ్రీసిటీ (తడ), నవంబర్ 13 ప్రభాతవార్త: పరిసరాల పరిశుభ్రత ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తడ కండ్రిగ పంచాయతీ కూడలి నందు కళాజాత బృందం, చైతన్య భారతి కళా సేవా సంఘం ఆధ్వర్యంలో కళా ప్రదర్శన నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఏ విధంగా ఉంచుకోవాలి. అదేవిధంగా మండల పరిధిలో అన్ని పంచాయితీ కళా ప్రదర్శన నిర్వహించాలని ఎంపీడీవో శేఖర్ నాయక్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తుమ్మ శశి కుమార్, పంచాయతీ కార్యదర్శులు కళా గాబ్రిల్, మస్తాన్ బాబు, విజన్ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

జిఎస్‌డబ్ల్యుఎస్‌పై సమీక్ష

వాకాడు, నవంబర్ 13 ప్రభాతవార్త: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాల్లో ఉండేటటువంటి జిఎస్‌డబ్ల్యూఎస్‌లో ఉన్న వివిధ పెండింగ్ సర్వేలపై (ముఖ్యంగా సిటిజెన్ ఈకేవైఎస్ కౌశలం పై రివ్యూ చేయడం జరిగింది. ఈ సర్వేలలో ఎటువంటి అవకతవకలు, అలసత్వం లేకుండా సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా పరిధిలోని మండలాన్ని ప్రథమ స్థానంలో ఉంచాలని, ఈ సర్వేలలో ఏమైనా అవాంతరాలు ఉన్న యెడల వెంటనే తెలియ చేయాలని ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో 12 సచివాలయాల గాను కేవలం ఎనిమిది పంచాయతీ కార్యదర్శిల మాత్రమే హాజరవ్వడం జరిగింది అని ఎంపీడీవో తెలిపారు. ఈ రివ్యూ మీటింగ్‌లో డిప్యూటీ ఎంపీడీవో ఎన్ దేవదానం, కార్యాలయం ఏవో సి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

డక్కిలి, నవంబరు 13 ప్రభాతవార్త: పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంను మెనూ ప్రకారం అందించాలని డక్కిలి ఎంఈవో కిల్లా వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని కుప్పాయపాళెం గ్రామంలోని పాఠశాలను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు అందించే బోజనంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. పాఠశాలల వసతులుకు సంబందించి ఎమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.

ఉపాధి హమీ పథకం ద్వారా నిమ్మ మొక్కలు పెంపకం

డక్కిలి, నవంబరు 13 ప్రభాతవార్త; జాతీయ గ్రామీణ ఉపాధి హమీ పథకం ద్వారా రైతులకు నిమ్మ మొక్కలు సాగుకు సాయం అందిస్తున్నట్లు ఎంపీడీవో రవీంద్రబాబు తెలిపారు. మండలంలోని డి.వడ్డిపల్లి గ్రామంలో సాగవుతున్న నిమ్మ మొక్కలు సాగును పరిశీలించారు.అంతకు ముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డక్కిలి మండల ఉపాధి హమీ పథకం ఏపీవో కుమారస్వామి,ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉన్నారు.

యూరియా కొరత లేకుండా రైతులకు అందిస్తాం

డక్కిలి మండలంలోని రైతులందరికి రబీ సీజన్‌లో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయశాఖ అధికారి శిరీషా తెలిపారు. మండలంలోని దగ్గవోలు గ్రామంలో గురువారం ఆమె రైతులకు యూరియా పర్మిట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దగ్గవోలు సర్పంచ్ మస్తాన్ నాయుడు,రైతులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ.. ప్రజాద్రోహం : ఎంఎల్‌సీ

కోట, నవంబర్ 13 ప్రభాతవార్త: గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహోన్నత ఆశయంతో నెలకొల్పిన మెడికల్ కాలేజీలను కూటమి సర్కార్ కుట్ర పూరితంగా ప్రైవేటీకరణకు పాల్పడుతోందని, ఇది ప్రజాద్రోహమని ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ మండిపడ్డారు. గురువారం కోట మండలం కర్లపూడి, వెంకన్నపాలెం గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థుల ప్రయోజనం కోసం జిల్లాల వారీగా వైద్య విద్యతో పాటు నాణ్యమైన చికిత్సలు అందించేందుకు జగన్‌మోహన్‌రెడ్డి మెడికల్ కాలేజీలను తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, సిద్ధవరం సొసైటీ మాజీ ఛైర్మన్ సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డి, కర్లపూడి సర్పంచ్ రాజ్యలక్ష్మి, సెంట్రల్ బ్యాంకు మాజీ డైరెక్టర్ నరమాల వెంకటరమణయ్య, నేదురుమల్లి హరీష్‌రెడ్డి, చిల్లకూరు సాయి ప్రసాద్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పాముల సురేంద్ర, రేష్మా, శశిధర్‌రెడ్డి, వలిపి శ్రీనివాసులు, మల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కర్లపూడిలో స్వమితామిత్ర గ్రామసభ

కోట, నవంబర్ 13 ప్రభాతవార్త: మండలం కర్లపూడి గ్రామంలో గురువారం సర్పంచ్ రాజ్యలక్ష్మి అధ్యక్షతన స్వమితమిత్ర గ్రామసభను ఎంపిడిఓ దిలీప్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రభుత్వ భూములను, గ్రామకంఠాలను గుర్తించి ప్రజలకు యాజమాన్యపు హక్కులుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. కర్లపూడిలో 256 మందికి గాను 162 మందికి భూమి యాజమాన్య హక్కు పత్రాలను త్వరలోనే ఇస్తామని చెప్పారు.

విద్యానగర్‌లో వాహనాల తనిఖీలు

కోట, నవంబర్ 13 ప్రభాతవార్త: మండలం విద్యానగర్‌లో గురువారం సాయంత్రం ఎస్ఐ పవన్‌కుమార్ తన సిబ్బందితో పలు వాహనాలను తనిఖీలు చేశారు. ఎలాంటి పత్రాలు లేకుండా తిరుగుతున్న పలు వాహనాలపై కేసులు నమోదు చేశారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కార్లు, జీపులు, ఇతర వాహనదారులు సీటు బెల్టు ధరించాలని సూచించారు. రోడ్డు రవాణా నిబంధనలు పాటించాలని కోరారు.

ఇద్దరు నిందితులు అరెస్ట్

ఓజిలి, నవంబర్ 13 ప్రభాతవార్త: కొందరు మోసగాళ్లు ఇళ్లు, స్థలాలు, కార్లు ఇస్తామని నమ్మబలికి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు అందడంతో భారీ మోసాన్ని గుర్తించారు. వివరాలిలా ఉన్నాయి. కొమ్మూరు గురుప్రసాద్ అలియాస్ ప్రసాద్‌రెడ్డి (బాలాయపల్లి గ్రామం), సగ్గం శిల్పాప్రియాంక (ఓజిలి మండలం కుందాం గ్రామం) అనే వారు ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేసి.. పేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు, కార్లు అందిస్తామని నమ్మించారు. ప్రజల వద్ద నుంచి ఏజెంట్ల ద్వారా భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. నాయుడుపేట మండలంలో ఏజెంట్‌గా పనిచేసిన సాధన ద్వారా సుమారు 25 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడయింది. దొనపర్తి సాధన ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నాయుడుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఈ నెల 12న నాయుడుపేటలోని కరెంటాఫీసు సమీపంలో గురుప్రసాద్, శిల్పాప్రియాంకలను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

కళాశాలలను ప్రవేట్ పరం చేస్తే ఆందోళన

వెంకటగిరి, నవంబర్ 13 ప్రభాతవార్త: ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటు పరం చేస్తే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని రాష్ట్ర శ్రీ విముక్తి సంఘటన రాష్ట్ర నాయకురాలు కె.అజిత తెలిపారు. పిడిఎస్ఓ ఏరియా మహాసభ పట్టణంలోని పింజల వీరయ్య కళ్యాణ మండపంలో జరిగింది. పిడిఎస్ఓ నాయకులు సిహెచ్ పవన్ అధ్యక్షతన మహాసభ ప్రారంభమైంది. విద్యార్థుల కోసం గత ప్రభుత్వం మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తే ఈ ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయాలనుకోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేస్తే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు గౌస్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య కళాశాల లను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం విద్యను వ్యాపారంగా మార్చే కుట్ర అని తెలిపారు. ఈ మహాసభలో ఏర్పడిన ఏరియా కమిటీలో సిహెచ్. పవన్ కన్వీనర్‌గా, మనోజ్, తేజు, లక్ష్మి నరసింహ, శ్రీను, ప్రవళిక, దేవి, భవాని కమిటీ మెంబర్లుగా ఎన్నికయ్యారు. ముందుగా విశ్వోదయ క్రీడా ప్రాంగణం నుంచి ప్రదర్శన ప్రారంభమై భ్రమరాంబా సెంటర్ మీదగా వెళ్లి తిరిగి పింజల వీరయ్య కళ్యాణ మండపానికి చేరుకున్నారు.

రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేస్తాం

బాలాయపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త: యూరియా కొరత లేదు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని యాచారం సొసైటీ అధ్యక్షులు, మాజీ ఏఎంసీ చైర్మన్ సీసీ నాయుడు తెలిపారు. మండంలం యాచవరం సొసైటీ లో రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఎకరాకు మూడు బస్తాలు లెక్కన యూరియా అందజేస్తున్నట్లు తెలిపారు. యూరియా కార్డులు ఉంటే ఏ మండలాల వారైనా ఏ సొసైటీలో అయినా యూరియా తీసుకొని వెళ్లవచ్చునని ఏ.ఓ.విజయలక్ష్మి తెలిపారు. వైసీపీ ప్రభుత్వం యూరియాపై దుష్ప్రచారం చేస్తుందని యాచవరం సొసైటీ అధ్యక్షులు సిసి నాయుడు ఆరోపించారు. యూరియా దొరకదని రైతులు నిరాశ చెందవద్దని రైతులకు అవసరమైన బస్తాలు జిల్లా అధికారులతో మాట్లాడి తెప్పించి ఇస్తామని తెలిపారు. వెంగమాంబపురం, అక్క సముద్రం, కయ్యూరు, పచ్చారు చేను వారి గ్రామాల్లోనే యూరియా ఇస్తామని అన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో టిడిపి నేతలు దామా మధు నాయుడు, ఎం శివ, ఎంవసంత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బోరుకు మరమ్మతులు చేయించాలి

వెంకటగిరి, నవంబర్ 13 ప్రభాతవార్త: పట్టణంలోని ఉర్దూ పాఠశాల సమీపంలో ఉన్న తాగునీటి బోరు తుప్పు పట్టి శిథిలమై ఉందని స్థానికులు తెలిపారు. తాగునీటి బోరు పైపు తుప్పు పడిందని చెప్పారు. తాగునీటి బోరు శిథిలమైన అందువల్ల ఇబ్బంది పడుతున్నట్లు ఆందోళన చెందారు. మున్సిపల్ అధికారులు చర్య తీసుకుని బోర్‌ను బాగు చేయాలని కోరారు.

అదనపు యాక్సెస్ రోడ్డుకు రైల్వేశాఖ ఆమోదం : ఎంపీ

వెంకటగిరి, నవంబర్ 13 ప్రభాతవార్త: తిరుపతి-రేణిగుంట ప్రధాన రహదారిపై రైల్వే గేటు నంబర్ 107 వద్ద నిర్మిస్తున్న రోడ్ అండర్ బ్రిడ్జి నుండి తిరుపతి వైపుకు మాత్రమే యాక్సెస్ రోడ్డు ఉండగా ఇందుకు అదనంగా ఎడమ వైపుకు వైపుకు అనగా రేణిగుంట వైపు యాక్సెస్ రోడ్డును ఏర్పాటు చేసేందుకు దక్షిణ మధ్య రైల్వే నుంచి ఆమోదం లభించిందని ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి తెలిపారు. తిరుపతి నగర విస్తరణతో ట్రాఫిక్ భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రస్తుతం నిర్మిస్తున్న అండర్ బ్రిడ్జ్‌కు పాత హీరోహోండా షోరూం వద్ద రైల్వే గేట్ నంబర్ 107 వైపు మాత్రమే యాక్సెస్ ఉండటంతో భవిష్యత్తులో వాహనదారులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ముందుచూపుతో ఎంపీ ప్రతిపాదన పంపారు. ఈ నిర్ణయంతో తిరుపతి-రేణిగుంట మార్గం నుండి మంగళం, లీలామహల్ సర్కిల్ వైపుకు వాహనాలు సులభంగా వెళ్లే అవకాశం కలుగుతుందని ఎంపీ తెలిపారు.

నేడే ప్రజా దర్బార్

పెళ్లకూరు, నవంబర్ 13 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్‌ను శుక్రవారంనాడు పెళ్లకూరు మండలం ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహిస్తున్నట్లు పెళ్లకూరు మండలం తహశీల్దార్ సిహెచ్ హరికృష్ణ పత్రికలకు విడుదల చేసిన ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులతో పాటు సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని మండలంలోని ప్రజలందరూ ఈ ప్రజా దర్బార్‌లో పాల్గొని తమ సమస్యలను విన్నవించుకోవాలని కోరారు.

కష్టపడి పనిచేసిన వారిని పార్టీ మర్చిపోదు : ఎమ్మెల్యే

గూడూరు, నవంబర్ 13 ప్రభాతవార్త: పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడి పనిచేసిన వారిని ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ మర్చిపోదని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ స్పష్టం చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మండల క్లస్టర్, యూనిట్, గ్రామ బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన మాట్లాడారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో గురువారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మండల క్లస్టర్, యూనిట్, గ్రామ బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించి, మా తెలుగు తల్లికి గేయాన్ని ఆలపించి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన వారిని ఎవరిని మర్చిపోయేది లేదని స్పష్టం చేశారు. గూడూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు శీలం కిరణ్ కుమార్, గూడూరు పట్టణం రూరల్ చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు, మండలాల అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు నాయుడు, దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, బిల్లు చెంచురామయ్య, రహీం, నాయకులు పట్టాభిరామరెడ్డి మట్టంశ్రావణిరెడ్డి,గుండాల శ్రీదేవి లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

గూడూరు, నవంబర్ 13 ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో గురువారం లైన్స్ క్లబ్ అధ్యక్షులు అక్కన రమణయ్య ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు లయన్ వాకాటి రామ్మోహన్ రావు దాతృత్వంతో ఎం.జె.ఎఫ్ఐ ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. వారు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ రవి చంద్రారెడ్డి, ట్రెజరర్ వీరేంద్రనాథ్, మదనమేటి రమణయ్య, రూపేష్ రెడ్డి, డాక్టర్స్ చంద్రహాస్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో విస్తృతస్థాయి పోలీసు తనిఖీలు

తొట్టంబేడు,నవంబర్ 13 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలోని పలు కీలక ప్రాంతాల్లో టూటౌన్ సిఐ నాగార్జున్ రెడ్డి పర్యవేక్షణలో వారి సిబ్బంది విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించారు. సిఐ నాగార్జున్‌రెడ్డి ఆర్‌టిసి బస్టాండు ప్రాంతంలోనూ, పార్శిల్ ఆఫీసులో తనిఖీలు నిర్వహించారు. ఢిల్లి పేలుళ్ళు సంఘటనతోనూ ఉగ్రవాదుల హెచ్చరికలతో జిల్లా ఎస్పి సుబ్బరాయుడు ఆదేశాలతో డివైయస్‌పి నరసింహామూర్తి ఆదేశాలతో డివిజన్‌లోని పోలీసులు ఆర్‌టిసి బస్టాండు, రైల్వే స్టేషన్,ఆలయ పరిసరాల్లో పరిశీలనలు జరిపారు. రైల్వే స్టేషన్‌లో కొందరు యాత్రికుల బ్యాగులను తనిఖీ చేసారు. అక్కడ అధికారులను అప్రమత్తం చేసారు. ఏదైనా అనుమానం ఉంటే తమకు సమాచారం అందించాలని సూచించారు.

యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగండి..!

ఏపి సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ చినబాబు

రామచంద్రాపురం, నవంబర్ 13 ప్రభాతవార్త: యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపి సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ చినబాబు పిలుపునిచ్చారు. కమ్మపల్లిలోని తన స్వగృహంలో గురువారం పలువురు టిడిపి నాయకులు ఆయనను కలసి కేక్ కటింగ్‌చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ యువకులు స్వచ్ఛంధంగా కుటీర పరిశ్రమలు నెలకొల్పుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువతీ యువకులను పారిశ్రామిక వేత్తలుగా చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని మోహన్‌బాబు, పాలడుగు సాయి, నరేష్, నీలకంఠ చౌదరి, చరణ్, లక్ష్మీపతి, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా డిఆర్‌ఓ

చిత్తూరు, నవంబర్ 13 ప్రభాతవార్త: జిల్లా ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ఆఫీసర్స్ అసోసియేట్ కార్యవర్గంను గురువారం ఏర్పాటు అయ్యింది. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో జరిగిన జిల్లా ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ మేరకు జిల్లా ఆఫీసర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా వ్యవసాయశాఖ జెడి జె.మురళీకృష్ణ, కార్యదర్శిగా సర్వశిక్షాభియాన్ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.వెంకటరమణ, కోశాధికారిగా జిల్లా సహకార అధికారి ఎస్.లక్ష్మీ, అసోసియేట్ అధ్యక్షులుగా ఉద్యానశాఖ డిప్యుటీ డైరెక్టర్ డి.మధుసూధన్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జిల్లా ప్రణాళిక అధికారి వి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా జడ్పీ సిఇఓ వి.రవికుమార్‌నాయుడు, డ్వామా పిడి ఆమినేని రవికుమార్, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి ఇ.శంకరన్, జిల్లా ఖజానా శాఖ డిప్యుటీ డైరెక్టర్ జె.రామచంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి కె.సుధాకర్‌రావులు, జాయింట్ సెక్రటరీలుగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీదేవి, జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ కెవి రాఘవులు, ఎపిఎస్‌పిడిసిఎల్ సూపరిటెండెంట్ ఇంజనీర్ ఎస్‌కె ఇస్మాయిల్ అహ్మద్, పంచాయతీరాజ్ ఎస్ఇ ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, కార్యవర్గ సభ్యులుగా జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గుణశేఖర్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం సి.సురిబాబు, ఎపిఎస్‌డబ్ల్యుఆర్ఇఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ టి.పద్మజ, గ్రామ, వార్డు సచివాలయాల డిఎల్‌డిఓ జి.రవికుమార్, జిల్లా పౌర సంబంధాల శాఖ డిప్యుటీ డైరెక్టర్ వేలాయుధం, జిల్లా సర్వే డిడి టి.జయరాజ్, చిత్తూరు మున్సిపల్ కమీషనర్ పి.నరసింహప్రసాద్, జిల్లా భూగర్భ జలశాఖ డిప్యుటీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, జిల్లా బిసీ సంక్షేమశాఖ అధికారి ఎస్‌కె రబ్బానీభాషా, జిల్లా అదనపు ఎస్పీ రాజశేఖర్‌రాజు, జిల్లా దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ కె.చిట్టెమ్మలు నియమితులయ్యారు.

ఏడుసార్లు చేప పిల్లలు వదలడం అదృష్టం : ఎమ్మెల్యే

పిచ్చాటూరు, నవంబర్ 13 ప్రభాతవార్త: అరణియార్‌లో ఏడు సార్లు చేప పిల్లలు వదలడం అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే చేతులు మీదుగా 6 లక్షలు చేప పిల్లలు విడుదల చేసారు. ఈ నెల 18 తరువాత జలాశయంలో మరో 4 లక్షలు చేప పిల్లలు అరణియార్ రిజర్వాయర్‌లో వరుసగా ఏడు సార్లు చేప పిల్లలు వదలడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సంతోషం వ్యక్తం చేశారు. పిచ్చాటూరు అరణియార్ పాత గేట్ల వద్దకు ఎమ్మెల్యే ఆదిమూలం చేరుకొని, అధికారులు, మత్స్య కార్మిక సంఘం నేతలతో కలిసి 6 లక్షల చేప పిల్లలను తొలివిడతగా జలాశయంలో వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మత్స్య కార్మికులు సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏటా 10 లక్షలు చొప్పున ఇప్పటి వరకు 66 లక్షల చేప పిల్లల వదిలి రికార్డు సృష్టించిన ఘనత తనకు దక్కడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఏట వదలాల్సిన మిగిలిన 4 లక్షలు చేప పిల్లలు సైతం ఈ నెల 18 తరువాత జలాశయంలో వదలనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. వాటిని త్వరగా పంపిణీ చేయాలని జిల్లా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి శాంతి, స్థానిక తహశీల్దారు సుబ్రమణ్యం లను ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే తమకు సబ్సిడీకి వలలు, బోట్లు, సైకిళ్లు పంపిణీ చేయాలని కార్మికులు ఎమ్మెల్యేకు విన్నవించారు.

- జైకా నిధులతో అరణియార్ ఆధునికీకరణ : ఎమ్మెల్యే

జపాన్ ఇండస్ట్రీస్ కో ఆపరేటివ్ అసిస్టెన్స్(జైకా) నిధులు రూ.35 కోట్లతో గతంలో ప్రారంభించిన పనులు పదిశాతం మాత్రమే పూర్తి చేసి కాంట్రాక్టర్ చేతులెత్తేశారని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు. ఇంకా రూ.28 కోట్లు మిగిలి ఉందని, గత కాంట్రాక్ట్‌ను రద్దు చేసి, ఈ నిధులకు మళ్లీ టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టాలని, ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి, ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లానని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ ప్రక్రియ పై దృష్టి సారించాలని, అరణియార్ ను పూర్తి స్థాయిలో ఆధునికీకరించి ఈ ప్రాంత అన్నదాతలను, మత్స్య కార్మికులను ఆదుకోవాలని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ శాంతి, ఎఫ్‌డిఓ మధుసూదన్, అంజర్వర్ పి. రవికుమార్, ఉమ్మడి చిత్తూరు జిల్లా మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు రత్నం, ఇరిగేషన్ డీఈ శ్రీనివాసులు, ఎంపిడిఓ మహమ్మద్ రఫీ, ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, అరణియార్ ఆయకట్టు చైర్మన్ రవి రెడ్డి, అరణియార్ మత్స్య కార్మిక సంఘం చైర్మన్ ఎత్తిరాజు రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా క్రౌడ్ కంట్రోల్ మేనేజ్‌మెంట్

- రోప్ పార్టీ విధులపై ప్రత్యేక అవగాహన